## రూ.25లక్షల విలువైన గంజాయి పట్టివేత



-మూడు కార్లు, ఒక బైకు స్వాధీనం
-వివరాలు వెల్లడించిన సీఐ వెంకటేశ్వరరావు

2లో

www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
శనివారం | 30 | ఆగస్టు | 2025
పేజీలు : 8


# పైరవీకారుల అడ్డాలుగా ప్రభుత్వ కార్యాలయాలు..!

**-సామాన్యుని గోసకు దొరకని పరిష్కారం**
**-బయటనే సెటిల్‌మెంట్**
**-కాసులుంటేనే పనులు**

ప్రభుత్వ కార్యాలయాల్లో చేయి చాపడం ఈనాటిది కాకపోయినా నిరభ్యంతరమైన పనులను చేసేందుకు మాత్రం అప్పటి అధికార యంత్రాంగం వెనకడుగు వేసేది కాదు. సామాన్యుల బాధలను అడిగి తెలుసుకుని పరిష్కారం చూపేవారు. ఇక రాజకీయ నేతలు సైతం సామాన్యులకే దన్నుగా నిలిచే వారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పేద, మధ్యతరగతి ప్రజలకు సంబంధించిన పనుల పరిష్కారానికి జాప్యం జరుగుతుంటే ప్రజల పక్షాన అప్పటి నాయకులు వకాల్తా పుచ్చుకునే వారు. ఏదో ఒక రకంగా సామాన్యులకు న్యాయం చేసే వారు. కానీ ఇప్పుడు పరిస్థితి తారుమారైంది. అవినీతి అధికారులు, రాజకీయ పైరవీకారులు కలగలిసి పోయారు. ప్రజల దగ్గర పీల్చిపిప్పి చేసి అధికారులకు ముట్టజెప్పే ఓ తరం ఇప్పుడు రాజకీయాల్లో చెలామణి అవుతుంది. ప్రతి పనికి ఓ రేటు కట్టి దానిని బజాప్తగా అప్పగించడమే కొందరి రాజకీయ నాయకులకు పనిగా మారింది. ముఖ్యంగా అధికార పార్టీ నాయకులైతే ఇక కార్యాలయమే సాగిలపడుతుంది. ఈ నేపథ్యంలో సామాన్యుల పరిస్థితి అయోమయమైంది. రాజకీయ నేతలు తమ గోడు పట్టించుకోక, అధికారులు స్పందించక ఇబ్బందిపడుతున్నారు.

-ప్రజాపక్షం/ఖమ్మం

2లో



## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**-అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు**
**-మంత్రి పొంగులేటి**


**ప్రజాపక్షం/కూసుమంచి:** పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ పాలన సాగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ఆయన పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, గ్రామ పంచాయితీ భవనం ప్రారంభించి, పిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూస్, రెండు జతల సాక్స్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో ఉన్న బీటీ రోడ్డు గత సంవత్సరం నుండి వచ్చిన వరదలో కొట్టుకుని పోయిందని, కోటి 22లక్షలతో పాలేరు పిడబ్ల్యాడి రోడ్డు నుండి హట్యాతండా వరకు బీటీ రోడ్డు మరమ్మతుల పునరుద్ధరణకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. గతంలో వరదలకు దెబ్బతిన్న కాలువలు, రోడ్ల మరమ్మత్తు పనులు, అంతర్గత సీసీ రోడ్లు, పశువైద్యశాల, త్రాగునీటి సరఫరా పనులు, లింక్ కెనాల్ నిర్మాణం వంటి అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. టెండర్ ప్రక్రియ త్వరగా ముగించి అభివృద్ధి పనులను

మిగతా 2లో..

## మళ్లీ వరద గోదారి..!

**భద్రాచలం వద్ద 43 అడుగులకు చేరిన వరద**

- మొదటి ప్రమాద హెచ్చరిక జారీ
- మరింత పెరిగే అవకాశం









**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాచలం వద్ద గోదావరి వరద మళ్లీ పెరుగుతోంది. శుక్రవారం 43 అడుగులకు చేరుకోవడంతో అధికారులు మొదటి ప్రమాదహెచ్చరికను జారీ చేశారు. దీంతో గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వరద పరిస్థితులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌తో ఫోన్‌లో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచన చేశారు. ఎగువన కురుసున్న భారీ వర్షాల కారణంగా గోదావరికి మరో సారి వరద తాకిడి పెరిగింది. గోదావరిపై ఉన్న ప్రాజెక్టులు నిండుకుండను తలపిస్తున్నాయి. ఎగువ నుండి ప్రాజెక్టుల్లో వరద నీరు చేరుకోవడంతో దిగువకు విడుదల

మిగతా 2లో..

# పైరవీకారుల అడ్డాలుగా ప్రభుత్వ కార్యాలయాలు..!

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ప్రభుత్వ కార్యాలయాలు పైరవీకారులకు అడ్డాలుగా మారుతున్నాయి. పోలీస్ స్టేషన్లు కూడా ఇందుకు భిన్నంగా లేవు. సక్రమమో అక్రమమో కానీ పైరవీకారుల అవతారమెత్తిన రాజకీయ నాయకుల కనుసన్నల్లోనే ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు జరుగుతున్నాయన్నది వాస్తవం. ఏదైనా ఒక కారణం చేత పని చేయకుంటే వెంటనే పైస్థాయి నాయకుల నుంచి ఫోన్లు చేయించడం ఆనవాయితీగా మారింది. ఈ ఫోన్లకు స్పందించే అధికారులు రెండు రకాలుగా ఉన్నారు. ముందుగా అక్రమాన్ని సక్రమం చేసే క్రమంలో ఒక్కసారి ఎంఎల్ఎ లేదా పెద్ద నాయకునితో ఫోన్ చేయించండి ఆ ఫోన్ కాల్‌ను ఆసరాగా చేసుకుని పని చేస్తానంటూ పైరవీకారులతో ఒప్పందాలు కుదుర్చుకునే అధికారుల సంఖ్య ఇప్పుడు పెరుగుతుంది. ప్రతి పనికి ఏదో ఒక రేటు మాట్లాడుకోవడం అంతా సజావుగా జరిగిన తర్వాత పుచ్చుకోవడం అధికారులకు ఇబ్బంది లేకుండా పోతుంది. అవసరానికి తమ వద్దకు వచ్చే వారి పనుల వివరాలను తెలుసుకోవడం ఈ పనికి ఇంత ఖర్చు అవుతుందని చెప్పడం ఆ తర్వాత అధికారులతో మాట్లాడటం డిల్ ఓకే ప్రోసిడ్ అంటూ కోడ్ భాష మాట్లాడటం పరిపాటిగా మారింది. ప్రజల నుంచి వసూలు చేసిన సొమ్ము నీకు కొంత నాకు కొంత అని పంచేసుకుంటున్నారు. ఇందులో కొన్ని కార్యాలయాలను కొంత మంది అధికారులను మినహాయించాల్సి వచ్చినా వారి సంఖ్య బహు స్వల్పం. మంత్రుల కంటే ఉన్నతాధికారుల కంటే ఈ పైరవీకారులు చెప్పిన పని వెనువెంటనే అవుతుందంటే అతిశయోక్తి కాదు. ఇసుక ట్రాక్టర్లు, భూముల రిజిస్ట్రేషన్, ధృవీకరణ పత్రాలు, పోలీస్ స్టేషన్‌లో చిల్లర పంచాయతీలు ఈ పైరవీకారుల కనుసన్నల్లోనే జరుగుతుంటాయి. ఈ పైరవీకారులకు రాజకీయ ముద్ర అన్నింటికి మించి అధికార ముద్ర ఉండడంతో వీరికి ఎదురు లేకుండాపోయింది. ఏ అనుమతినైనా ఇట్టే చేస్తామంటూ చిటికెలేస్తున్నారు. కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా సామాన్యుడికి, పలుకుబడి లేని వారికి పనులు కాకపోవడంతో చివరకు పైరవీకారులనే ఆశ్రయిస్తున్నారు. ఇటీవల రిజిస్ట్రేషన్లకు సంబంధించి కంప్యూటర్ సెంటర్లే కీలక పాత్ర పోషిస్తున్నాయి. భూములైనా, ప్లాట్లు అయినా ఒప్పందమంతా కంప్యూటర్ సెంటర్లలోనే జరిగిపోతుంది. సాయంత్రానికి అధికారులకు చేరిపోతున్నాయి. ఇటీవల కాలంలో ఏసిబి దాడులు ఉధృతంగా జరుగుతుండడంతో లంచాలకు అలవాటుపడిన అధికారులు మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గడిచిన ఏడాదిగా ఈ పైరవీకారుల జోరు మరింత పెరిగింది. ఇందులో ఇందిరమ్మ ఇండ్లకు కూడా మినహాయింపు లేకుండా వసూళ్లు చేశారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఇక కొందరైతే తామే ఎంఎల్ఎలుగా చెలామణి అవుతూ పనులు చక్కదిద్దుతున్నారు. మిగిలిన రాజకీయ పార్టీల విజ్ఞప్తులను అధికారుల దరి చేరనివ్వడం లేదు. తాము చెప్పిందే చేయాలి లేకుంటే బదిలీయే అన్న హెచ్చరికలు తరచూ వినవస్తున్నాయి. గత ప్రభుత్వంలో కొందరు ఇదే రీతిగా వ్యవహరించి తాము ఉన్న పార్టీని ఆ పార్టీ నేతలను భ్రష్టు పట్టించారు. ఇప్పుడు అదే కథ పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంది. ఖమ్మం జిల్లాలో ఓ ప్రజాప్రతినిధి ఇటువంటి పైరవీకారులపై కొరడా ఝుళిపించడమే గాక తనతో తిరగవద్దని తన కార్యాలయానికి రావద్దని హెచ్చరిక చేసినట్లు ప్రజలు చెప్పుకుంటున్నారు. అయినా ప్రజాప్రతినిధుల ముసుగులో కుటుంబ సభ్యులు పైరవీలు కొనసాగుతున్నాయన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ విషయం సదరు ప్రజాప్రతినిధి దృష్టికి ఇంకా వెళ్లలేదని తెలుస్తుంది. కొందరు అధికారులు ఆ ప్రజాప్రతినిధి కుటుంబ సభ్యునికే భూ పరిష్కార బాధ్యతను అప్పగించినట్లు తెలుస్తుంది. మిగిలిన నియోజక వర్గాల్లో మాత్రం పైరవీల జోరు మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది. సంక్షేమం, అభివృద్ధి, ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన పనుల విషయంలో పైరవీకారుల జోరును తగ్గించకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పకపోవచ్చు.

# రూ.25లక్షల విలువైన గంజాయి పట్టివేత

**ప్రజాపక్షం/పినపాకః** పినపాక మండలం పెంటన్నగూడెం గ్రామం వద్ద భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నామని ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర తెలియజేశారు. ఒడిశా నుంచి హైదరాబాద్ కు తరలిస్తున్న 50 కేజీల గంజాయిని పట్టుకుని, నలుగురిని అరెస్టు చేసినట్లు తెలిపారు. పోలీసులకు ముందుగా అందిన సమాచారంతో గురువారం వాహన తనిఖీలు చేపట్టామన్నారు. మూడు కార్లలో తరలిస్తున్న 50 కేజీల గంజాయి, నలుగురు నిందితులు పట్టుబడ్డారన్నారు. అలాగే ముందు ఫైలెట్ గా ద్విచక్రవాహనంపై వెళుతున్న మరొకరిని పట్టుకున్నామని తెలిపారు. మొత్తం ఐదుగురుపై కేసు నమోదు చేశామన్నారు. పట్టుబడిన గంజాయి విలువ స్థానికంగా రూ 25 లక్షల వరకూ ఉంటుందన్నారు. నిందితులు పల్లెపు శ్రీకాంత్ (కరీంనగర్), దాసరి వెంకటేశ్వరరావు (చంద్రుగొండ), మడకం రాజు (కుంట చతిస్గడ్), కొండూరి వినయ్ (చింతకాని), తంబళ్ల పుల్లారావు (చంద్రుగొండ) గా వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# మళ్లీ వరద గోదారి..!

**(మొదటిపేజీ తరువాయి)** చేస్తున్నారు. మహారాష్ట్రాలో పెద్ద ఎత్తున వర్షాలు పడుతుండటంతో పాటు గోదావరి పరివాహకజిల్లాల్లో వర్షపు నీరు ముంచెత్తడంతో ఆ నీరంతా గోదావరిలో వచ్చి కలుస్తోంది. మరోప్రక్క ప్రాణహిత, ఇంద్రావతి నదులు సైతం పొంగి పొర్లుతూ నదిలో కలుస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లో పడుతున్న వర్షాలకు తెలంగాణ రాష్ట్రంలోని చర్ల మండలంలో గల తాలిపేరు ప్రాజెక్టులోకి భారీ వర్షపునీరువచ్చి చేరుతుండటంతో ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని దిగువనున్న గోదావరి నదిలోనికి విడుదల చేస్తున్నారు. తద్వారా క్రమంగా భద్రాచలం వద్ద వరద తాకిడి పెరుగుతోంది. ఈ వరద క్రమేపీ పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలుపుతున్నారు. ఈనెల 21వ తేది మూడవ ప్రమదాహెచ్చరిక చేరువలో51.09 అడుగుల వరద ప్రవహించినంది. అక్కడి నుండి క్రమంగా తగ్గతూ వచ్చింది. 22వ తేదిన 48 అడుగులకు ప్రవహించడంతో అధికారులు 2వ ప్రమాద హెచ్చరిక కొనసాగించారు. అదే రోజు సాయంత్రం వరకు 43 అడుగుల దిగువకు చేరుకోవడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరికతో పాటు మొదటి ప్రమాద హెచ్చరికను సైతం ఉపసంహరించారు. అక్కడ్నుండి క్రమేపీ తగ్గుతూ వచ్చిన గోదావరి నది గత గడిచిన మూడు రోజుల నుండి పడుతున్నవర్షాల కారణంగా మరోసారి పెరుగుతోంది. 29వ తేది సాయంత్రం 42 అడుగుల చేరుకుని రాత్రి కడపటి వార్తలు అందే వరకు మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి 43 అడుగుల దాటి ప్రవహిస్తుండటంతో అధికారులు తొలి ప్రమాద హెచ్చరికను వారం రోజుల్లో మరో సారి ఎగురవేశారు. ఎగువన వరద ప్రవాహం పెద్ద ఎత్తున ఉడటంతో గోదావరికి మరిత వరద పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో అధికారులు లోతట్టు ప్రాంతాలను అప్రమత్తం చేస్తున్నారు. గోదావరి తీరంలో గజీతగాళ్లతో పాటు డిడిఆర్‌ఎఫ్ బృంధాలు, నాటు పడవలు సిద్ధం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో నదీ తీరంలో చోటు చేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**(మొదటిపేజీ తరువాయి)**
ప్రారంభించేందుకు చర్యలు చేపడతామన్నారు. మల్లాయిగూడెం నుండి భగత్‌వీడు వరకు రూ 3కోట్ల 30లక్షలతో బీటీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, గతంలో రూ 45లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు నిర్మించామని, త్రాగునీటి సమస్యలు పరిష్కరించామని తెలిపారు. లింగారం తండాలో రూ 20లక్షల రూపాయలతో చేపట్టిన గ్రామ పంచాయితీ భవనం ప్రారంభించామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసిన తర్వాత లింగారం తండా, గన్యా తండా వేరు వేరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామ పంచాయితీ భవనానికి ప్రహరీ గోడ, అంగన్వాడీ భవనం త్వరలో మంజూరు చేస్తామని అన్నారు. జీళ్ల చెరువు గ్రామంలో రూ 2 కోట్ల 25లక్షలతో నిర్మించనున్న ఆర్‌అండ్‌బి రోడ్డు నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ వరకు ఉన్న ఘాట్ రోడ్డు, రూ 20లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. జీళ్ళ చెరువు గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి కోసం డబుల్ లైన్ రోడ్డు, సైడ్ డ్రైయిన్లతో అద్భుతంగా తీర్చిదిద్దే దిశగా డిజైన్ చేశామని, ఈ రోడ్డు త్వరగా పూర్తి చేసి ఆలయానికి వచ్చే భక్తులకు ఉపయోగంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన తర్వాత ప్రజల దీవెనలతో పేదల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, 7లక్షల రేషర్ కార్డులు జారీ, రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ నిధుల జమ, 9 రోజులలో 9వేల కోట్ల రైతు భరోసా నిధులు అందించామని, క్వింటా సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని అన్నారు. పేదల సొంతింటి నిర్మాణాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే 4.5లక్షలు ఇండ్లు మంజూరు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3500 పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, 4 విడతల్లో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 5లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు విడుదల చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజులలో అర్హులైన పేదలందరికి తప్పని సరిగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. సంక్షేమ హాస్టల్స్‌లో చదివే పిల్లలకు 40శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ చార్జెస్ పెంచడం జరిగిందన్నారు. అనంతరం కూసుమంచి మండలం జీళ్ల చెరువు ఎంపిపిఎస్ పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పిఎస్‌ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో షూస్, రెండు జతల సాక్స్‌లను మంత్రి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆర్‌అండ్‌బి ఎస్‌ఈ యాకోబు, డిప్యూటీ సీఈవో నాగపద్మజ, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, కూసుమంచి తహసీల్ధార్ రవికుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బూజు దులుపుతున్న సాదాబైనామా ఫైళ్లు

### -రైతుల్లో ఆనందం



**ప్రజాపక్షం/పెనుబల్లిః** తెల్ల కాగితం, అగ్రిమెంట్ ఫారాలు ద్వారా రాసుకున్న భూమి కొనుగోలుకు సంబంధించి ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్నా రైతులకుఆశ నెరవేరే సమయం ఆశన్నమైంది. 2020 లో మీసేవ ద్వారా సాదాబైనామ లో అర్హత పొందేందుకు పెనుబల్లి మండలంలో 14,335 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. అప్పట్లో ఈ వివాదం కోర్టు పరిధిలో ఉండటంతో సాదాబైనామా క్రమబద్ధీకరణ నిలిచిపోయింది. ఇటీవల సాదా బైనామా పట్ల కోర్టు సానుకూల తీర్పు అందించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా అప్పట్లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులన్నీ రెవిన్యూ శాఖ మూటలు కట్టి అట్టి దరఖాస్తులను దాచి పెట్టింది. కోర్టు తీర్పు అనుకూలంగా వెలువడటం తో రెవెన్యూ శాఖ అట్టి ఫైళ్లను బూజు దులిపి దరఖాస్తులను పరిశీలించి రెవిన్యూ గ్రామాల వారీగా క్రమ సంఖ్యలో దరఖాస్తులను సిబ్బంది పెడుతున్నారు. ఇదిలా ఉండగా జూలై నెలలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గ్రామ సభలో నిర్వహించగామండలంలో 5,135 దరఖాస్తులు భూములకు సంబంధించి రైతులు దరఖాస్తు చేసుకున్నారు. అందులో 3,175 దరఖాస్తులు సాదాబై నామ క్రమబద్ధీకరణ కొరకు కొందరు రైతులు దరఖాస్తు చేసుకున్నారు. రెవెన్యూ సిబ్బంది పెనుబల్లి తహశీల్దార్ ఎస్ వి నారాయణమూర్తి ఆదేశాలతో 2020 లో దరఖాస్తులను 2025లో గ్రామ సభల ద్వారా చేసుకున్న దరఖాస్తులను క్రమ సంఖ్యలో పెడుతున్నారు. కోర్టు తీర్పు ప్రచారమాద్యాల్లో 2020లో చేసుకున్న దరఖాస్తులకు మాత్రమే సాదా బైనామా క్రమబద్ధీకరణకు అవకాశం ఉందనే వార్తలు విలువలనుతో అప్పట్లో దరఖాస్తు చేసుకొని కొందరు రైతులు 2025 లో దరఖాస్తు చేసుకున్న కొందరు రైతులు ఆందోళనలో ఉన్నారు. తహశీల్దార్ నారాయణమూర్తి మాట్లాడుతూ రెవిన్యూ శాఖ నుంచి ఆదేశాలు వచ్చిన తర్వాత అందులో మార్గదర్శకాలు ఉంటాయని వాటిని పరిశీలించి జిల్లా అధికారుల ఆదేశాల ప్రకారం దరఖాస్తులను పరిశీలిస్తామని పైనుండి ఆదేశాలు రాకముందే రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన అన్నారు. 2020 నాటి దరఖాస్తులకు నోటీసులు జారీ చేసేందుకు సిబ్బంది అంతా కృషి చేస్తున్నారని నోటీసులు సైతం రెవెన్యూ గ్రామాల వారీగా ప్రతి దరఖాస్తుదారుడికి నోటీసులు జారీ చేయటం జరుగుతుందని పైనుంచి వచ్చే ఆదేశాల ప్రకారం మాత్రమే జరుగుతాయని ఆయన అన్నారు.

# నీటమునిగిన పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/వైరాః** వైరా మండలంలో ఇటీవల వర్షాలకు నీటమునిగిన పంటలను శుక్రవారం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్‌తో కలిసి పరిశీలించారు. వైరా మండలం వల్లాపురం, ముసలిమడుగు గ్రామాలతో పాటు పలు ప్రాంతాల్లో పంట పొలాలు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు. వ్యవసాయ అధికారులు మండలంలో పర్యటిస్తున్నారని నష్టపోయిన పంట పొలాలు వివరాలు నమోదు చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటనర్సిరెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# క్రీడా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

**-చదువుతో పాటు క్రీడలకు సమయం కేటాయించాలి**
**-3కె రన్ ప్రారంభించిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రత్యేక సమయం కేటాయించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని క్రీడాకారులు భవిష్యత్తులో మరింత నైపుణ్యాన్ని కనబర్చి జిల్లాకు గుర్తింపు తీసుకు రావాలని కలెక్టర్ తెలిపారు. సర్దార్ పటేల్ స్టేడియంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. సర్దార్ పటేల్ స్టేడియంలో భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటిన హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని వారి చిత్ర పటానికి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పూలమాల వేసి నివాళులర్పించారు. జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో పతాకాలు సాధించిన క్రీడాకారులను కలెక్టర్ సన్మానించి జ్ఞాపికలు అందించారు. వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. తొలుత 3కె రన్‌ను సర్దార్ పటేల్ స్టేడియం వద్ద అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డితో కలిసి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జెండాఊపి ప్రారంభించి పాల్గొన్నారు. ఇల్లందుక్రాస్ రోడ్డు, ఇందిరా నగర్ సెంటర్ నుండి జెడ్పి సెంటర్ మీదుగా ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల పోటీల వల్ల ఆరోగ్యం, ఉల్లాసం, సాంఘిక సౌభ్రాతృత్వం పెరిగి శారీరక, మానసిక పనితీరు మరింత మెరుగవుతుందన్నారు. విద్యార్థులు ప్రతి రోజు తప్పనిసరిగా క్రీడలకు ప్రత్యేక సమయం కేటాయించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యం అధికంగా ఉంటుందని ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడల్లో ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా ఆత్మవిశ్వాసం, ధైర్యం వంటి లక్షణాలు అలవడతాయన్నారు. క్రీడల్లో ఎంపిక అవడం వల్ల విద్య, ఉద్యోగ, ఉపాధిలో మరింత మెరుగైన అవకాశాలు లభిస్తాయన్నారు. భారత దిగ్గజం హాకీ ఆటగాడు ధ్యాన్‌చంద్ దేశానికి, క్రీడా రంగానికి చేసిన సేవలు మరువలేనివని కలెక్టర్ కొనియాడారు. ధ్యాన్‌చంద్ పుట్టినరోజును జాతీయ క్రీడా దినోత్సవంగా జరపడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంలో యూనెక్స్ సన్‌రైజ్ 11వ తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ బాల బాలకల బ్యాట్మ్‌మెంట్ ఛాంపియన్ షిప్ పోటీలను జిల్లా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, అధికారులు, కోచ్‌లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

**-రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ సమావేశం**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్పరెన్స్ హాల్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఫోటో ఎలక్టోరల్ గ్రామ పంచాయతీ, మండల పరిషత్ కార్యాలయాల్లో ఈనెల 28న ప్రదర్శించామన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై కార్యాచరణ చేశామన్నారు. అసెంబ్లీ ఓటర్లను వార్డుల వారీగా గ్రామ పంచాయతీ ఎలక్టోరల్‌పై తిరిగి కూర్పుకు సంబంధించి అభ్యంతరాలు ఉంటే ఈనెల 30లోగా సంబంధిత ఎంపిడివోకు సమర్పించాలన్నారు. అట్టి అభ్యంతరాలను ఈనెల 31న పరిష్కరించి సెప్టెంబర్ రెండున వార్డుల వారీగా గ్రామ పంచాయతీ తుది ఓటర్ జాబితా పబ్లికేషన్ చేయనున్నట్లు ఆమె తెలిపారు. జిల్లాలో 571 గ్రామ పంచాయతీలకు 5,214 వార్డులు ఉన్నట్లు ఆమె తెలిపారు. 8,02,690 ఓటర్లకు 5,214 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 30న మండల స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, జెడ్పి డిప్యూటీ సిఈవో నాగ పద్మజ, వివిధ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తడి పొడి చెత్తలపై అవగాహన



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 26వ డివిజన్‌లో తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం 26వ డివిజన్ సుగ్గల వారి తోట పరిధిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి వెలువడే చెత్తను తడి పొడి చెత్తగా వేరు చేయడం ద్వారా శుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. ఇటీవల ఇండోర్ నగరంలో అధ్యయనం చేసిన పారిశుధ్య నిర్వహణకు సంబంధించి మొదటిసారిగా ఖమ్మం నగరంలో 26వ డివిజన్ ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. తడి చెత్తను వృథా చేయకుండా వర్మి కంపోస్టు రూపంలో తయారు చేసుకోవచ్చునని మేయర్ తెలిపారు. తడి చెత్తను సేంద్రియ ఎరువుగా మార్చుకుని గృహ తోటలు, పూల తోటలు, వ్యవసాయ భూములకు ఎరువుగా వాడుకోవచ్చునని తెలిపారు. మెప్మా ఆధ్వర్యంలో ఎరువు తయారీ, కొనుగోలు జరిపేలా తగు ఏర్పాట్లు చేస్తామన్నారు. తడి చెత్తను సరైన రీతిలో వినియోగిస్తే అది ఎంతో విలువైన ఎరువుగా మారుతుందన్నారు. అనంతరం డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో మేయర్ పాల్గొన్నారు. ప్రతి వారంలో రెండు రోజులు డ్రైడే పాటించాలని ఇల్లు, కార్యాలయాలు, కాలనీలలో నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను శుభ్రపర్చడం ద్వారా దోమల పెరుగుదలను అరికట్టవచ్చునని, సీజనల్ వ్యాధులను నియంత్రించవచ్చునన్నారు. అనంతరం మేయర్ మొక్కలు పంపిణీ చేశారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షిస్తే నగరం పచ్చదనంతో నిండుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప మేయర్ ఫాతిమాజోహరా, టిఎంసి సుజాత, ఎస్ఐ మల్లయ్య, ఎన్‌రోల్‌మెంట్ ఏఈ శ్రీనివాస్, సిఓ ద్రౌపతి, వార్డు ఆఫీసర్ రాజు, జవాన్ రాజు, ఆర్‌పిలు, ఆశా, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీలను శుభ్రం చేయించిన ఎంపిడిఓ



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం కెజి సిరిపురం గ్రామంలో రోడ్డు నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వెళ్లే దారి రెండు ప్రక్కల ఉన్న డ్రైనేజీలు నీరు నిల్వ ఉండి ఎటు పోకుండా ఉండడంతో ఇబ్బందిపడుతున్న ప్రజలు ఎంపిడివో సక్రియ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన మండల పరిషత్ అధికారి సక్రియ గ్రామపంచాయతీ కార్యదర్శి పిలిచి గ్రామంలో జెసిబి సాయంతో డ్రైనేజీలో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. గత కొన్ని రోజులుగా గ్రామంలో డ్రైనేజీల్లో నీరు నిల్వ ఉండి దుర్వాసనతో ఇబ్బందిపడుతున్న ప్రజలు సమస్యను ఎంపిడివో సక్రియ పరిష్కరించడంతో గ్రామ ప్రజలు పలువురు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీసు అధికారులకు ప్రతిభా పురస్కారాలు

**- అభినందించిన సిపి**



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీసు సేవా పతకాలలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలో అందించిన ఉత్తమ సేవలకు గాను ఉత్తమ సేవ పతకాలను అందుకున్న పోలీసు అధికారులను పోలీసు కమిషనర్ సునిల్‌దత్ అభినందించారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక పోలీసు కమిషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పతకాలు పొందిన వైరా ఏసిపి ఎం అబ్దుల్ రహెమాన్, ఐటికోర్ ఎస్సై పి. సత్యనారాయణతో పాటు మరో నలుగురు పోలీసు అధికారులు, వివిధ పోలీసు స్టేషన్లలో పనిచేస్తున్న ఎస్సైలు బి.వెంకటరమణరావు, జె.వెంకటేశ్వర్లు, ఎన్. వెంకటరెడ్డి ఉన్నారు. అదేవిధంగా మహోన్నత సేవపతకాన్ని హెడ్‌కానిస్టేబుల్ ఎస్‌కె సయ్యద్‌హుస్సేన్ ఉన్నారు. వీరికి సిపి సునిల్‌దత్ సేవపతకాలను శుక్రవారం అందజేసి అభినందించారు.

# వసతి గృహ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** మహిళా శిశు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఉద్యోగినుల వసతి గృహంలో ఉండుటకు ప్రవేశముల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వసతి గృహము స్వీయ నిర్వహణ పద్ధతిపై నిర్వహించబడుతుందన్నారు. హాస్టల్‌లో ఉండుటకు ప్రవేశం పొందాలనుకునే వారు సంబంధిత ధృవీకరణలతో వసతి గృహంలో సంప్రదించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయం నందు లేదా ఏదైనా సంస్థ, షాపింగ్ మాల్ నందు ఉద్యోగం చేస్తున్న మహిళా ఉద్యోగినులై ఉండాలన్నారు. వయస్సు 18 నుంచి 40 సంవత్సరాలు ఉండాలని ఆర్థికంగా వెనకబడిన వారై ఉండాలన్నారు. ఉద్యోగం కొరకు శిక్షణ పొందుతున్న విద్యార్థినిలు కూడా ప్రవేశానికి అర్హులన్నారు. అర్హత కలిగిన వారు పుట్టిన తేదీ, ఉద్యోగ ధృవీకరణ పత్రం, శిక్షణ తరగతికి చెందిన పత్రం, శాలరీ సర్టిఫికెట్ ధృవపత్రాలతో ఉద్యోగినులు వసతి గృహాన్ని సందర్శించాలన్నారు. ఈ వసతి గృహం ఖమ్మం వెజిటబుల్ మార్కెట్ గేట్ ఓల్డ్ డిఆర్‌డిఏ ఆఫీస్ ప్రక్కన ఉందని తెలిపారు. పూర్తి వివరాలకు ఫోన్ నెం. 7901017341 సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుతాం



**ప్రజాపక్షం/బోనకల్:** రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామని డిసిసి కార్యదర్శి బంధం నాగేశ్వర రావు అన్నారు. మండలంలోని ముష్టికుంట్లలో కాంగ్రెస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో భారీ చేరికల కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. ముఖ్య అతిథిగా బంధం నాగేశ్వరరావు పాల్గొని పలు కుటుంబాలకు పార్టీ కండువాను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తెచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు స్థానిక ఎన్నికల్లో మరో మారు సత్తా చాటాలన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను ప్రభుత్వం, పార్టీ అధిష్టానం గుర్తిస్తుందన్నారు. ఉద్యోగ ఖాళీల భర్తీ, రాజీవ్ యువ వికాసం తదితర పథకాలతో రాష్ట్ర ప్రభుత్వం యువతకు అండగా ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు, ఉద్యోగాలు, ఉపాధి కల్పనలో యువను మోసగిస్తోందన్నారు. కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందని, రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం శ్రేణులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు బోయినపల్లి వెంకటేశ్వర్లు, షేక్ షాజహాన్, షేక్ ముస్తాఫా, షేక్ జానిమియా, అమరేసి సీతయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, మహిళ నాయకురాలు అమరేసి ప్రమీల, యూత్ అధ్యక్షులు షేక్ చాంద్ పాషా తదితరులు అన్నారు.

# రైతులను ఆదుకోవాలి



**ప్రజాపక్షం/వైరా :** వైరా మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన పంట పొలాలను సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాల రావు ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా యామాల గోపాల రావు మాట్లాడుతూ గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి చేతికొచ్చిన పంటలు దెబ్బతిన్నాయని దీంతో అన్నదాతలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. పత్తి పూతకు వచ్చే దశలో పూత రాలిపోవడం జరిగిందని, పెసర చేతికొచ్చే పరిస్థితి లేదని ఇలా పంటలు పూర్తిగా వర్షానికి దెబ్బతిన్నాయని, తణక్షమే వ్యవసాయ అధికారులను గ్రామాల్లో పర్యటించి నష్టపోయిన పంటలను అంతరాయేసి నివేదిక ప్రభుత్వానికి అందించి రైతులను దుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఆళ్ళ రాంబాబు, రేమల్లి నారాయణ, నాయకులు కంచర్ల నారాయణ, నాగరాజు, కొండలరావు, పెడకంటి ఉదయ్, కంచర్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన మోహ్మద్ హబ్జీ



ప్రజాపక్షం/భద్రాచలం : మరోసారి మతసామరస్యానికి నిదర్శనంగా గోదావరి తీరం నిలిచింది. తాజాగా పట్టణానికి చెందిన మోహ్మద్ అసాద్ హబ్జీ భద్రాద్రి మహారాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపానికి విచ్చేసి వినాయకున్ని దర్శించుకున్నారు. ఆయన పూజా కార్యక్రమాల్లో పాల్గొని రూ.5116 గణేష్ నవరాత్రుల కార్యక్రమానికి కానుక అందజేసి తన ఔధార్యాన్ని చాటుకున్నారు. ఈ చర్యలో హిందూ ముస్లీం భాయ్‌భాయ్ అనే నినాదాన్ని మరో సారి రుజువు చేశారు. మతాల మధ్య అడ్డుగీత కంటే మనవత్వమే గొప్ప మతమని చాటి చెప్పారు. ఈ సందర్భంగా మండపం ఆవరణ హిందూ ముస్లీం భాయ్‌భాయ్ అనే నినాదంతో మార్మోగింది. భద్రాద్రి మహారాజ్ సభ్యులు ఆయనకు షాలువా కప్పి సత్కరించి సన్మానించారు. మతపరమైన సంప్రదాయాలను గౌరవించడం, ఇతరుల పండుగలలో భాగస్వామ్యం కావడం సమాజంలో స్నేహ పూర్వక వాతావరణానికి దారి తీస్తుందని ఈ ఘటన మరో సారి స్పష్టం చేసింది. పట్టణంలో చోటు చేసుకున్న ఈ ఘటన భద్రాచలానికి మాత్రమే కాకుండా దేశమంతటికీ ఆదర్శం కావాలని ఐకమత్యమే భారతతీయ సంస్కృతి అని ఆచరణలో చూపించిన సంఘటనగా పలువురు ప్రముఖులు అభివర్ణించారు.

## సింగరేణి గ్రామ పంచాయితీలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం..!





ప్రజాపక్షం/కారేపల్లి: సింగరేణి మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పారిశుధ్యం అస్తవ్యస్థంగా మారింది. డ్రైనేజీల నిర్మాణం సక్రమంగా లేకపోవడం, శుభ్రం చేయకపోవడం, పూడిక తీయకపోవడం వల్ల మురుగు నీళ్లు పొంగిపొర్లుతున్నా యి. మురికి నీరు రోడ్లపైకి వచ్చి లోతట్టు ఇండ్లలోకి చేరుతుంది. సైడ్ కాల్వల్లో షీల్డ్ ఎప్పటికప్పుడు తొలగించకపోవడంతో ప్లాస్టిక్ వ్యర్థాలతో డ్రైనేజీలు నిండి పలు కాలనీలలో ప్రజలు రోడ్ల వెంట నడుచుకుంటూ వెళ్తుంటే దుర్గంధం వెదజల్లుతోంది. కాలనీల్లో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి చిట్టడవిని తలపిస్తుండంతో కారేపల్లి మండల కేంద్రం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాలకు సింగరేణి మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు వెరిగి, డ్రైనేజీలలో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తా చెదారం పేరుకుపోవడంతో వాటిని తొలగించేందుకు సంబంధిత అధికారులు నత్త నడకన పనులు చేస్తున్నారు. మండల కేంద్రంలోని భరత్‌నగర్ కాలనీ, సంత దేవాలయం సమీపంలోని కాలనీ, బీసీ కాలనీ, పెద్దమ్మ గుడి కాలనీ, సినిమా హాల్ వెనకాల గల కాలనీ, రైల్వే స్టేషన్ రోడ్, శివారు కాలనీల్లో ఖాళీ స్థలాలు అత్యధికంగా ఉండటంతో వాటిల్లో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి దట్టంగా మారాయి. నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని నిబంధనలు ఉన్నప్పటికీ పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు. విష పురుగులు, సర్పాలతో విపరీతమైన దోమలు ఇళ్ల లోకి వస్తున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వార్డుల్లో బ్లీచింగ్ పాగింగ్ చేయించాలి

### మున్సిపల్ కమిషనర్‌కు సిపిఐ వినతి



ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో బ్లీచింగ్ చల్లించి దోమల నివారణకు బాగించబట్టాలని వైరా మండల కార్యదర్శి యా మాల గోపాలరావు అన్నారు. శుక్రవారం సిపిఐ నాయకులతో కలిసి గోపాలరావు ము న్సిపాల్ కమీషనర్ గురులింగకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి నీరు పలు వార్డుల్లో నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆ నీటిని తొలగించి ప్రతి వార్డులో వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు బ్లీచింగ్ చల్లించాలని అన్నారు. అదేవిధంగా ప్రతి వార్డులో దోమల నివారణకు పాగింగ్ చేపట్టాలని, మున్సిపాల్ పరిధిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మిట్టపల్లి రాఘవరావు, మండల సహాయ కార్యదర్శి మూట కొండ, రైతు సంఘం నాయకులు కొండా రామకృష్ణ, రేమల్లి నారాయణ, ప్రసాద్, షేక్ యాకూబ్‌అలి, గురుమూర్తి, గారపాటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు తెలపండి

**జిల్లా వ్యాప్తంగా 6,69,024 మంది ఓటర్లు**
**- కలెక్టర్ జితేష్ వి పాటిల్**



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : రానున్న గ్రామపంచాయితీ ఎన్నికల దష్ట్యా విడుదల చేసిన ముసాయిదా జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా తెలపాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు కోరారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాలరావుతో కలిసి కలెక్టర్ ఓటర్ జాబితా తయారీ, ప్రచురణ, పోలింగ్ స్టేషన్ల జాబితా ప్రచురణ తదితర అంశాలపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామపంచాయితీల్లో ముసాయిదా ఓటర్ జాబితా ప్రచురించినట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 471 పంచాయితీల్లో మొత్తం 6లక్షల 69వేల 24 మంది ఓటర్లు ఉన్నారని, వారిలో పురుషులు 3,25,033 కాగా మహిళా ఓటర్లు 3,43,967 మంది ఉండగ ఇతరులు 24 మంది ఉన్నారని తెలిపారు. 4168 వార్డులకు గానూ 4242 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఈనెల 30 నాటికి మండల స్థాయిలో రాజకీయ పార్టీల వారు సమావేశాలు నిర్వహించుకుని అభ్యంతరాలు లిఖిత పూర్వకంగా తెలపాలని, సెప్టెంబర్ 2వ తేది నుండి ఓటర్ల తుదిజాబితా ప్రచురిస్తామన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జెడ్పి సిఇఓ నాగలక్ష్మి, జిల్లా పంచాయితీ అధికారి చంద్రమౌళి, కాంగ్రెస్ నుండి లక్ష్మణ్, బాలప్రసాద్, బిఆర్ఎస్ నుండి రేగా కాంతారావు, సిపిఐ నుండి ఎస్ శ్రీనివాస్, సిపిఎం నుండి ఏ సత్యనారాయణ, బిజేపి నుండి నరేందర్, నోముల బాబు, ఆమ్ ఆద్మీ పార్టీ నుండి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యరంగంలో జిల్లా మరింత బలపడాలి

**-సేవా దృక్పథంతో వైద్యశాలలను నిర్వహించాలి**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా**
**- ఉషా మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ప్రారంభం**



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : ఏజెన్సీ గ్రామాలకు కేంద్రంగా ఉన్న కొత్తగూడెం పట్టణంలో వైద్యరంగం మరింత బలోపేతం కావాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని ఓల్డ్ డిపో ఏరియాలో నతనంగా ఏర్పాటు చేసిన ఉషా మల్టీ స్పెషాలిటీ అండ్ డయాల్సిస్ ఆస్పత్రిని శుక్రవారం ఆయన ప్రారంభించి ఆస్పత్రి యాజమాన్యానికి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ వైద్యశాల వివిధ జబ్బులు, ప్రాణాంతకమైన వ్యాధులు, కిడ్నీ,గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న పేదవర్గాల అధునిక వైద్యసౌకర్యం అందుబాటులోకి రావడం శుభపరిణామం అన్నారు. ప్రైవేటు ఆస్పత్రులకు కేవలం లాభాపేక్షతో కాకుండా ప్రజాసేవా భావంతో ముందుకు రావాలని, బలహీన వర్గాల ప్రజలకు తక్కువ ధరల్లో, అవసరాన్ని బట్టి ఉచిత సేవలు కూడా అందించాలన్నారు. వైద్య సేవలు అందరికీ హక్కుగా మారేలా ప్రభుత్వం కూడా ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించి పేదలకు చేయూతనివ్వాలని డిమాండ్ చేశారు. ప్రారంభ కార్యక్రమంలో వైద్యులు నాగరాజు, విజయ్‌కుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, మైనార్టీ సంఘాల రాష్ట్ర నాయకులు నయూమ్ ఖురేషి, మాజీ కౌన్సిలర్లు యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణ చారి తదితరులు పాల్గొన్నారు.

## బ్లాస్టింగులతో సత్తుపల్లి పట్టణం అతలాకుతలం

**తక్షణమే ఇండ్లకు మరమ్మతులు జరిపించాలని**
**జేవిఆర్ ఓసి పిఓ ప్రహ్లాద్‌కు సిపిఐ వినతి**



ప్రజాపక్షం/సత్తుపల్లి: సత్తుపల్లి పట్టణంలోని సింగరేణి సంస్థ ప్రభావిత ప్రాంతాలైన వెంగళరావునగర్ , ఎన్టీఆర్ కాలనీ, విరాట్‌నగర్, ద్వారకాపురి కాలనీ, గాంధీనగర్, రాజీవ్ నగర్ కాలనీ, కొత్తూరు, రేజర్ల తదితర కాలనీలలో సింగరేణి సంస్థ బాంబ్ బ్లాస్టింగ్ వల్ల అతలాకుతలమవుతున్నాయని, తక్షణమే ఇండ్లకు మరమ్మతులు జరిపించాలని జేవిఆర్ ఓసి పిఓ ప్రహ్లాద్ కు సిపిఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఇటీవల కాలంలో కొన్ని ఇళ్లను గుర్తించి మైనర్ రిపేర్లు చేయించిందని, ఆ పనులు సక్రమంగా చేయలేదని, బాధితులు చెప్పిన విధంగా పనులు చేయాలని రామకృష్ణ తెలిపారు. ఇంటి యజమాని సూచించిన విధంగా రిపేర్లు చేయాలన్నారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని, ప్రభావిత ప్రాంతాల ప్రజలకు నెలలో రెండు సార్లు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు ఆస్తమా, చర్మవ్యాధులు, క్యాన్సర్, షుగర్, బిపి తదితర జబ్బులు వస్తున్నాయని, తక్షణమే సింగరేణి సంస్ తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పలు వార్డుల్లో మంచి నీళ్ల సదుపాయం కొరకు ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేశారని, వాటి మెయింటినెన్స్ ను సింగరేణి సంస్థ చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ కార్యదర్శి తడికమళ్ళ యోబు, సిపిఐ పార్టీ పట్టణ సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య, పట్టణ కమిటీ సభ్యులు ఎరజాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి



ప్రజాపక్షం/బోనకల్: అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కోరారు. మండలంలోని రాపల్లి, బ్రాహ్మణపల్లి, కలకోట గ్రామాలలో దెబ్బతిన్న వరి, పత్తి సాగు రైతులను కలిసి నష్టం అంచనాను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, మండల వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, పంట నష్టం వేయాలని కోరారు. పంటనష్టం కారణంగా రైతులు చేసిన అప్పులు ఎలా తీర్చాలో పాలుపోని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పంట నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు రూ.30 వేలు నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి ఏనుగు రామకృష్ణ, ఏనుగు రవికుమార్, ఏలూరి రమేష్, వంగాల హన్మంతరావు, యంగల పెద్ద రమేష్, మాతంగి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**-ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్**



ప్రజాపక్షం/బూర్గంపాడు: వాతావరణం మార్పు వలన గ్రామాలలో వైరల్ ఫీవర్ విజృంభిస్తున్నందున హెచ్ఎం, ఉపాధ్యాయులు, వార్డెన్ సమన్వయంతో ఉండి ఆశ్రమ పాఠశాలలో చదివే పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూసి మెనూ ప్రకారం పౌష్టికారమైన ఆహారాన్ని అందించాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఉప్పుసాక గ్రామంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఉప్పుసాకలో ఆశ్రమ పాఠశాలను సందర్శించి డార్మెటరీ, డైనింగ్ హాల్, వంటగది, సిక్ రూమ్ పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం పని చేస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు, సిబ్బంది ఎటువంటి విభేదాలు పెట్టుకోకుండా అందరూ కలిసి కట్టుగా ఉండి విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్యంతో పాటు వారి విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రతి రోజు మెనూ ప్రకారం ఆహారం అందించాలని, స్టోర్ రూమ్‌లో నాసిరకమైన ఆహార పదార్థాలు డేట్ అయిపోయినవి ఉంటే వెంటనే తీసివేయాలని, జిసిసి నుండి సరఫరా అయ్యే ప్రతి వస్తువు నాణ్యతగా ఉన్నవి తీసుకోవాలన్నారు. అనంతరం సిక్ రూమ్‌లో వైద్య సేవలు తీసుకుంటున్న విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకొని, పిల్లలు అనారోగ్య బారిన పడినప్పుడు మెడికల్ క్యాంపులు నిర్వహించారా లేదా అని హెచ్ఎంని అడిగి తెలుసుకుని, పిల్లలకు రెండు మూడు రోజులు మించి జ్వరంగా ఉంటే వెంటనే దగ్గరలో ఉన్న పిహెచ్‌సికి తీసుకొని పోయి వైద్య పరీక్షలు చేయించి పిల్లల తల్లిదండ్రులకు, డిడి ట్రైబల్ వెల్ఫేర్, ఏటిడిఏ దృష్టికి విషయం తెలియజేయాలని అన్నారు. అనంతరం సిక్ రూమ్‌లో మందులను పరిశీలించి ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఎక్స్‌పైరీ డేట్ ఈనెలఖరు వరకే ఉందని కొత్త స్టాక్ తీసుకోలేదా అని ఏఎన్ఎంని అడిగి తెలుసుకుని డేట్ అయిపోయిన మందులు ఉంటే వెంటనే తీయించి వేయాలన్నారు. అనంతరం డిఎంహెచ్‌వోకు ఫోన్ కాల్ ద్వారా ఆదేశాలు జారీ చేస్తూ ఉప్పుసాక పాఠశాలలో నిర్వహించిన మెడికల్ క్యాంపుల వివరాలు, పిల్లల యొక్క ఆరోగ్య స్థితిగతులకు సంబంధించిన డేటా తనకు అందజేయాలని, సరిపడా మందులు ఈ పాఠశాలకు సరఫరా చేయాలన్నారు. వంట చేసే సిబ్బంది పరిశుభ్రతను పాటించి వంట గదిని వంట సామాగ్రిని ఎప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని, పాఠశాల ఆరుబయట రాత్రి పూట పిల్లలు ఎవరు రాకుండా చూడాలని, వర్షాకాలంలో విషపూరితమైన క్రిమి కీటకాలు పాములు తేళ్లు సంచరించే అవకాశం ఉన్నందున ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్ఎంకు ఆదేశించారు. మరమ్మతులు ఉంటే వెంటనే చేయించాలన్నారు. ఈకార్యక్రమంలో ఉప్పుసాక పాఠశాల హెచ్ఎం భీమ, వార్డెన్ శశికళ, ఎస్‌సిఆర్‌పి మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి రోడ్లు లేని గ్రామంగా తీర్చిదిద్దుతాం


**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



ప్రజాపక్షం/బూర్గంపాడు: సారపాక గ్రామ పంచాయితీలో పలు కాలనీలు, పరిసర ప్రాంతాలలో మట్టి రోడ్లను సీసీ రోడ్లగా తయారు చేసి చూపిస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం సుమారు రూ 85లక్షల రూపాయల అంచనా వ్యయంతో సారపాక పరిధిలోని రాజీవ్‌నగర్ కాలనీ, గాంధీనగర్, భాస్కర్ నగర్, ఓడియా క్యాంపు, బొగ్గు సూర గుట్ట కాలనీ ప్రాంతాలలో పలు సీసీ రోడ్లు నిర్మాణభివృద్ధి ప్రారంభోత్సవాలను కాంగ్రెస్ కార్యకర్తల, గ్రామస్తుల మధ్య ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన దృష్టికి పలు ప్రాంతాల ప్రజలు కొన్ని సమస్యలు వివరించగా వెంటనే సానుకూలంగా స్పందించి తక్షణమే పరిష్కారం మార్గం చూపుతానని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సారపాక పంచాయితీలో ఉన్నటువంటి ప్రతి మారుమూల మట్టి రోడ్లను సైతం సీసీ రోడ్లుగా నిర్మాణం చేపట్టడమే కాకుండా, డ్రైనేజీ కోసం నిధులు కేటాయించి పూర్తి చేస్తామన్నారు. అదే విధంగా విద్యుత్ సమస్య లేకుండా కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి దశలవారీగా విద్యుత్ స్తంభాల నిర్మాణం చేపట్టి అవసరమైన చోట ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేసి పేద ప్రజల జీవితాలు వెలుగులో ఉండే విధంగా తీర్చిదిద్దుతామన్నారు. అదే విధంగా సందేళ్ల రామాపురం ప్రాంతంలో స్థల సేకరణ, ఐసిడిఎస్ కార్యాలయం ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతుందని, దానికి వెంటనే నిధులు కేటాయిస్తామని స్థలాన్ని ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. సారపాక పంచాయితీలో పాటు, మండలంలో ఉన్నటువంటి 17 గ్రామ పంచాయితీలలోకూడా మాస్టర్ ప్లాన్‌తో అభివృద్ధి దిశగా నిధులు కేటాయించి పూర్తి స్థాయిలో పనులు వేగవంతం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, జిల్లా మైనార్టీ సంఘం అధ్యక్షులు మొహమ్మద్ ఖాన్, పినపాక బి బ్లాక్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బర్ల నాగమణి, తహసీల్దార్ కేఆర్‌కెవి ప్రసాద్, మండల అభివృద్ధి అధికారి జములారెడ్డి, సిడిపిఓ రేవతి, డిఈ వెంకటేశ్వర్లు, ఏఈ చంద్రశేఖర్, హౌసింగ్ ఈఈ సత్యనారాయణ, మాజీ సొసైటీ ఛైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల నాయకులు ఇంగువ రమేష్, పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, దారం రమేష్‌రెడ్డి, తిరుపతి చంటి, లాలయ్య, నాగరాజు, సుధాకర్‌రెడ్డి, మోహన్ రావు, మహిళా నాయకురాలు రేణుక, దేవి, సిపిఐ పార్టీ నాయకులు పేరాల శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీలో కార్మికులు మొత్తం ఎంతమంది?

**-విధులకు వస్తుంది ఎంతమంది**
**-విధులకు రాకుండా జీతాలు తీసుకుంటుంది ఎంతమంది?**




ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ ఎంతమంది కార్మికులు ఉన్నారు. విధులకు ఎంతమంది హాజరవుతున్నారు అనేది ఇప్పుడు అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. వైరా మున్సిపాలిటీలో 14 జీవో క్రింద 65 మంది స్పెషల్ డ్రైవ్ క్రింద 50 మందిని తీసుకున్నారు. ఎవరు ఎక్కడ ఏ పనిచేస్తున్నారు అనే దానిపై కూడా ఒక ప్రత్యేకమైన స్పష్టత లేదని చెప్పవచ్చు. మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డుల్లో కార్మికులు ఎక్కడ పనిచేస్తున్నారు. ఎవరెవరు ఎక్కడ విధులు నిర్వహిస్తున్నారు అనేది ఎవరికి తెలియని అంతుపట్టని విషయం. సుమారు 115 మంది మున్సిపాలిటీలో డ్రైవర్లు బిల్‌కలెక్టర్లు పారిశుద్ధ్య కార్మికులు జవాన్లు తదితర విభాగాల్లో పనిచేస్తున్నారు. కని ఉదయం విధులకు వచ్చినవారు మళ్లీ ఎక్కడ పనిచేస్తున్నారు. ఏ వార్డులో ఉన్నారు అనేది కూడా ఎవ్వరికి తెలియదు. కేవలం అటెండెన్స్ కోసమే కొంతమంది ఉదయం మున్సిపాల్ కార్యాలయం వద్ద కనిపిస్తారు. తర్వాత మరల వారు కనిపించరు. నెల వచ్చేసరికి జీతాలు తప్పకుండా ఇస్తారు. ఇప్పటికే మున్సిపాలిటీలో విధులు సక్రమంగా నిర్వహించకపోవడంతో పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్యలు తాండవిస్తున్నాయి. కార్మికులు పూర్తి స్థాయిలో విధుల్లో కొనసాగితే వార్డుల్లో సమస్యలు తలెత్తవు. కాని వీరు విధులకు రారు. ఉదయం కనపడి జీతాలు తీసుకుంటారు. కేవలం మెయిన్ రోడ్డు వరకే పారిశుద్ధ్య పనులపై కార్మికులు కనిపిస్తారు తప్ప మిగతా వార్డుల్లో కనిపించరని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్మికులు విధుల నిర్వహణపై పర్యవేక్షణ ఎవరిది? ఎవరు సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారు. ఎవరు విధులకు దుమ్మా కొడుతూ జీతాలు తీసుకుంటున్నారు అనే దానిపై జిల్లా అధికారులు దృష్టిపెడితే పూర్తిస్థాయిలో బయటకు వస్తుంది.

## మోడల్ డెమో ఫామ్‌కు డ్రిప్ ఏర్పాటుకు సన్నద్ధం



ప్రజాపక్షం/బూర్గంపాడు: జిల్లాలో ప్రజలకు అదనపు ఆదాయం, ఉపాధి అవకాశాలు పెంచేలా మోడల్ డెమో ఫామ్‌ను రూపొందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా శుక్రవారం మోరంపల్లిబంజర్ గ్రామ పంచాయితీ పరిధిలోని కెనాల్ పక్కన ఉన్న నీటిపారుదల శాఖ భూమిలో నూతనంగా ఏర్పాటు చేయనున్న మోడల్ డెమో ఫామ్ స్థలాన్ని జిల్లా ఉద్యానవన అధికారి కిశోర్ డ్రిప్ ఇన్‌స్టాల్ చేయడానికి ఫినోలెక్స్ డ్రిప్ కంపెనీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మోడల్ డెమో ఫామ్ ద్వారా రైతులకు మాత్రమే కాకుండా మహిళలకు కూడా ఉపాధి అవకాశాలు కలగడం, సరి కొత్త వ్యవసాయ పద్ధతులు పరిచయం కావడం ద్వారా అదనపు ఆదాయ వనరులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏపీవో విజయలక్ష్మి, ఈసీ వెంకట్, పంచాయితీ కార్యదర్శి భవాని తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న



ప్రజాపక్షం/ఆళ్లపల్లి: శ్రీవరసిద్ధి వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల పరిధిలోని మర్కోడు గ్రామ పంచాయితీ జిన్నెలగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన గణేశుని మండపం వద్ద భక్తులు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. తదనంతరం విగ్రహ నిర్వహణ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మూడో రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వేమూరి రవికుమార్, మమత దంపతులు ఇరువురిని విగ్రహ దాతలను గ్రామ పెద్దలు వేమూరి రాంబాబు, చిట్టిమల్ల బాబు, వేమూరి సత్యం కమిటీ సభ్యుల ప్రోత్సాహంతో ఘనంగా వారిని సన్మానించారు. కమిటీ సభ్యులు గ్రామ పెద్దలను చిరు సత్కారం చేశారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు సత్యం, వెంకట్రావు, సుధాకర్, రవి, హరిబాబు, నరసింహారావు, భిక్షం, తిరుపతి, వెంకన్న, వసంతరావు, విజయ్, నిఖిల్ నవీన్, సాయి, అరవింద్, అఖిల్, దిలీప్, యశ్వంత్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇండోర్ స్టేడియంలో క్రీడా దినోత్సవం



ప్రజాపక్షం/వైరా: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా వైరా ఇండోర్ స్టేడియంలో అండర్13, అండర్ 15, అండర్ 17, బాలబాలికలకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కాపా మురళీకృష్ణ సయ్యద్ అన్వర్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ క్రీడలు జీవితంలో ఉన్నత స్థితికి చేరడానికి క్రమశిక్షణ కలిగి ఉండడానికి సహకరిస్తాయని క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కోచ్ షేక్ అంజాద్‌పాషా ఆధ్వర్యంలో ఈక్రీడలు నిర్వహించారు.

## గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం



ప్రజాపక్షం/సత్తుపల్లి: సత్తుపల్లి మండలాల్లోని ఆయా గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసిందని, గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు వీధులన్నీ బృందమయంగా మారి ప్రజలు నరక యాతన అనుభవిస్తున్నారని, వీధిలైట్లు వెలగకపోవడంతో అంధకారంలో బిక్కు, బిక్కుమంటూ అడుగులు వేస్తున్నారని ప్రజల కష్టాలను అధికారులు పట్టించుకోవడంలేదని, సమస్యల పరిష్కరించుకుంటే ఆందోళన తప్పదని హెచ్చరించారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ. సత్తుపల్లి మండలం రామానగరం గ్రామంలో డ్రైనేజీలలో నిలిచిన నీటిని, బురదమయంగా మారిన రోడ్లను దండు ఆదినారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలు ఆయన దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మికాంత, అమల, పిల్లి జాను, సంజీవరావు, నాగమణి, రూతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మిరాకిల్ మైండ్‌లో తెలుగు భాష దినోత్సవం




ప్రజాపక్షం/సత్తుపల్లి: స్థానిక మిరాకిల్ మైండ్ పాఠశాలలో ఆటలు, తెలుగు భాషా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ క్రీడాకారుడు మేజర్ జాన్ చంద్ జన్మదిన సందర్భంగా ఆటల దినోత్సవం, తెలుగు భాషా పండిత పితామహులు గిడుగు వెంకట రామమూర్తి జయంతి వేడుకలు సందర్బంగా తెలుగు బాషా దినోత్సవ వేడుకలు నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ ఎం రత్నాకర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐక్యతకు గణేష్ ఉత్సవాలు దోహదం

- అన్నదానం మహోన్నతమైన సత్కార్యం
- పారిశుధ్యానికి ఉత్సవ కమిటీలు ప్రాధాన్యతనివ్వాలి
- అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన
- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** స్నేహభావం, సమాజ సేవ కలిగిన ఉత్సవాల ద్వారా ప్రజల మధ్య ఐఖ్యత పెరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. పట్టణలోని 30వ వార్డులో గల దుర్జన్ బస్తీలో గణేష్ నవరాత్రుల సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన, అన్నప్రసాద కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తాయని, సమాజంలో బలహీనవర్గాల ప్రజలకు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలో చాలా అవసరం అన్నారు. అన్నదానం అనేది అత్యున్నతమైన దానమని, ఇది కేవలం భక్తి కార్యక్రమమే కాకుండా పేద వర్గాలకు తోడ్పాటు అందించే సత్కార్యం అన్నారు. ఉత్సవ కమిటీల సభ్యులు కేవలం పండుగలకు పరిమితం కాకుండా సామాజిక సేవకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, మాజీ కౌన్సిలర్లు నేరెళ్ల సమైఖ్య, యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణ చారి సిపిఐ పట్టణ నాయకులు నేరెళ్ల శ్రీనివాస్ ,సుధాకర్ పాల్గొన్నారు.

# జిల్లాకు 50 ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్స్ మంజూరు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు 50 ఆటో మేటిక్ క్లీనర్స్ ను మంజూరు చేసినట్లు జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి యం.ఏ. ఆలీం తెలిపారు. మండల కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయం ను శుక్రవారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. శనివారం నిర్వహించనున్న ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్స్ అవగాహన కార్యక్రమం పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు...జిల్లాలో తొలిసారిగా ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్స్ వినియోగం పై నేలకొండపల్లి లో డేమో కార్యక్రమం ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం జిల్లాలోని అన్ని వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యదర్శులు సిబ్బంది కి అవగాహనకల్పించున్నట్లు తెలిపారు. గతంలో ఉన్న 256 ప్యాడీ క్లీనర్స్ కు కొత్తగా వచ్చిన క్లీనర్స్ కు అనుసంధానం చేసి వినియోగించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో తొలిసారిగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కు డ్రయ్యర్ ను మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరలోనే మిగతా మార్కెట్లకు అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలో గత సీజన్ లో 232 ధాన్యం కోనుగోలు కేంద్రాలకు అదనంగా మరో 50 కేంద్రాలు ఈ సీజన్కు పెంచే అవకాశం ఉన్నట్లు తెలిపారు. అందుకు తగ్గట్టుగా మార్కెట్ నుంచి అందించాల్సిన పరికరాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మార్కెట్ కమిటీల ఆదాయం గత ఏడాది రూ.63 కోట్ల కు గాను, రూ.65 కోట్లు సాధించినట్లు తెలిపారు. ఈ ఏడాది రూ.69 కోట్ల టార్గెట్ కాగా..ఇప్పటి వరకు రూ.15 కోట్ల ను సాధించినట్లు తెలిపారు. గడువు లోపు లక్ష్యం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. గతేడాది 1.80 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి వచ్చినట్లు తెలిపారు. ఈ ఏడాది పత్తి సాగు పెరిగినందున్న మార్కెట్ కు పత్తి దాదాపు 2 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి రావచ్చునని అన్నారు. పత్తి కి రూ.8,110 మద్దతు ధర ను చెల్లిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ధాన్యం కు కామన్ రకం కు రూ. 2369, గ్రేడ్ రకంకు రూ.2389 మద్దతు ధరను చెల్లించనున్నట్లు తెలిపారు. ఖమ్మం లో మిర్చి మోడల్ మార్కెట్ ను రూ.150 కోట్ల తో పనులు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో కొత్తగా మంజూరైన మత్కేపల్లి మార్కెట్ కు స్థలం పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి తో పాటు వివిధ శాఖల అధికారులు నేలకొండపల్లి లో జరిగే డేమో కు హాజరువుతున్నట్లు తెలిపారు.

# విద్యార్థులకు స్టేషనరి, నోట్ పుస్తకాల పంపిణీ



**ప్రజాపక్షం/పాల్వంచ :** మండలపరిధి బంద్రుగొండ పంచాయితీ కోయగట్టు ప్రాథమిక పాఠశాలలో 45 మంది విద్యార్థులకు కాకతీయ కమ్యూనిటి ఫౌండేషన్ సహకారంతో, కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్టేషనరీ, బ్యాగులు, నోటు పుస్తకాలను అందజేశారు. ఈ సంధర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కల్పనా చౌదరి మాట్లాడుతూ చదువుతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని, విద్యాభివృద్దికి కొల్లి ఫౌండేషన్ సహాయ సహకారాలను అందించడానికి ముందుంటుందన్నారు. చదువుకున్న వారు ఏ రంగంలోనైనా రాణిస్తారని చెప్పారు. ప్రతీ ఒక్కరు విద్యను ప్రోత్సహించాలని కోరారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్తులు చదువులో రాణించాలని సూచించారు. భవిష్యత్‌లో ఫౌండేషన్ తరుపున పాఠశాలకు పక్కా భవన నిర్మాణం కోసం తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలకు, విద్యార్థులకు సహాయ సహకారాలను అందిస్తున్న కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకులకు దన్యవాదములు తెలిపారు. అనంతరం కాకతీయ కమ్యూనిటి ఫౌండేషన్ గూడూరు సత్యనారాయణ, కో ఆర్డినేటర్ రూప్లా నాయక్ లను కల్పనాచౌదరి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొల్లి ఫౌండేషన్, కాకతీయ కమ్యూనిటి ఫౌండేషన్ సబ్యులు పాల్గొన్నారు.

# అలుగు వాగులపై వంతెనలు లేక కష్టాలు..!




**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాల మధ్యలో ఉన్న అలుగు వంతెనలపై వంతెనలు లేక ఆయా గ్రామాల ప్రజలు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వారు తెలుపుతున్నారు. మండల పరిధిలోని తాళ్లూరు వెంకటాపురం మధ్య ఉన్న చెరువు అలుగువాగుపై, పెద్ద కోరుకొండి పోచవరం మధ్య చెరువు అలుగువాగుపై, చిన్న కోరుకొండి కిష్టారం మధ్య చెరువు అలుగు వాగుపై కొర్లగూడెం, టేర్లగూడెం మధ్య చెరువు అలుగువాగుపై, కల్లూరు, లక్ష్మీపురం మధ్య చెరువు అలుగువాగు లపై వంతెనలు లేకపోవడం వల్ల వర్షాకాలం వస్తే అన్ని కష్టాలే ఈ కష్టాలు తీరేదన్నడు అనే ప్రశ్న మిగులుతుంది. కానీ వంతెనలు మాత్రం గత కొన్ని సంవత్సరాలుగా ఆయా గ్రామాల ప్రజలు ఎదురుచూపులతో కండ్లు కాయలు కాస్తున్నవి. ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు మంత్రులు హామీలు నీటి మూటలుగా మిగిలిపోతున్నాయే తప్ప అమలు అయ్యేది ఎన్నడు అని ఒకరినొకరు ప్రశ్నించుకుంటున్నారు. అధిక వర్షాలతో అష్ట కష్టాలు. వర్షాకాలంలో భారీ వర్షాలు కారణంగా వంతెనలపై నేడు ప్రవహిస్తూ ఉండటంతో రాకపోకలు కు అంతరాయం కలుగుతుంది. దీంతో వ్యవసాయ పనులు తోపాటు ఆరోగ్యం ఎరువులు పురుగు మందుల కొరకు మండల కేంద్రానికి, నిత్య అవసరాలు కొరకు వచ్చి పోవాలన్న తీసుకొని రావాలన్న ప్రతి సంవత్సరం ఇబ్బందులు గురికావాల్సి వస్తుందని ఆ యా గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు. అలుగువాగులపై లో లెవెల్ వంతెనపై బ్రిడ్జిలు నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

## -క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి : కలెక్టర్



**ప్రజాపక్షం/పాల్వంచ :** క్రీడల వలన మానసిక ఉల్లాసంతో పాటుగా శారీరక దృఢత్వం కలుగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్‌వి. పాటిల్ అన్నారు. రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిట శ్రీహరి ఆదేశాలతో స్పోర్ట్స్ అథారిటి చైర్మన్ శివసేన రెడ్డి పిలుపుతో జిల్లా యువజన క్రీడల అధికారి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రకాశం స్టేడియంలో జాతీయ క్రీడోత్సవంలో భాగంగా శుక్రవారం నిర్వహించారు. విజేతలకు కలెక్టర్ బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మేజర్ ద్యాన్ చందన్ పుట్టిన రోజును పురస్కరించుకొని జాతీయ క్రీడలను నిర్వహించుకొంటున్నామని అన్నారు. కొత్తతరం క్రీడాకారులను తీర్చి దిద్దేందుకు ఆగస్టు 29న, జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకొంటున్నామని చెప్పారు.క్రీడల వలన విద్యార్థులకు ఆత్మ విశ్వాసం పెరుగుతుందన్నారు. అతి తక్కువ సమయంలో స్పోర్ట్స్ డేను విజయవంతం చేసిన జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్, పి,టి, కోచ్‌లను, పిల్లల తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు యుగంధర్‌రెడ్డి, జిల్లా స్పోర్ట్స్ సెక్రటరి నరేష్, జిల్లా బాక్సింగ్ ప్రసిడెంట్ ఎర్రా కామేష్, టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు వై. వెంకటేశ్వర్లు, బ్యాట్‌మింటన్ సెక్రటరి సావిత్రి, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇందిరా ప్రియదర్శిని విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/పాల్వంచ :** పదమూడవ నేషనల్ స్పోర్ట్స్‌డే, మేజర్ ద్యాన్‌చంద్ జన్మదినం సంధర్భంగా ఈ నెల 28వ, తేదీన జరిగిన జిల్లా స్థాయి క్రీడల్లో భాగంగా హాకీ క్రీడలో పాల్వంచకు చెందిన న్యూ ఇందిరా ప్రియదర్శిని పాఠశాల విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచారు.తృతీయ స్థానాన్ని కైవసం చేసుకొన్నారు. దీనికి జిల్లా కలెక్టర్ జితేష్‌వి. పాటిల్ చేతుల మీదుగా విద్యార్థులు పతకాలను అందుకొన్నారు. ఈ సంధర్భంగా శుక్రవారం క్రీడల్లో రాణించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కేఎల్‌ఆర్ విద్యా సంస్థల అధినేత కే. నాగమణి, పాఠశాల ప్రిన్సిపాల్ బి. సుమతి,అద్యాపక బృందం, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పంటలకు నష్టపరిహారం చెల్లించాలి



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** అతి భారీ వర్షాల వల్ల రైతుల పంటలకు నష్టపరిహారం చెల్లించాలని మాస్ లైన్ ప్రజాపంథ జిల్లా నాయకులు జానోత్ ధర్మ, జాటోతు కృష్ణలు అన్నారు. శుక్రవారం వైరా ఎంఎల్‌ఏ మాలోత్ రాందాస్ నాయక్‌కి పలు విషయాలపై మాస్ లైన్ ప్రజాపంథ ఉమ్మడి జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని జడల చింత, తుమ్మలవాగు వద్ద అన్నారుపాడు అలుగు వాగు వద్ద ఉన్న చాప్ట , నరసాపురం నుండి బేతలపాడు వెళ్లే రోడ్డు మార్గంలో తుమ్మల వాగు, ఇతర ఈ వాగులపై కట్టిన చాప్టలు ఉన్నాయని, భారీ వర్షాలు వస్తే రాకపోకలకు ఇబ్బందులు ప్రజలు గురవుతున్నారని తెలిపారు. కావున ఈ వాగులపై హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మాణం చేయాలన్నారు. అతి భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరానికి పదివేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు పుల్లయ్య, కంకణాల అర్జున్‌రావు, మండల నాయకులు లక్ష్మ ణరావు, బాబు, వీరభద్రం, నరసింహారావు పాల్గొన్నారు.

# న్యాయాధికారికి ఘన సన్మానం



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** కొత్తగూడెం మూడవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా నూతన బాధ్యతలు స్వీకరించిన వనం వినయ్ కుమార్ ను జిల్లా న్యాయశాఖ ఉద్యోగులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రామిశెట్టి రమేష్ న్యాయాధికారి వినయ్ కుమార్‌కు షాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి దీకొండ రవికుమార్, కోశాధికారి లగడపాటి సురేష్ అసోసియేట్ అధ్యక్షులు నిమ్మల మల్లిఖార్జున్, ఉపాధ్యక్షులు ఈ మీనా కుమారి, జి ప్రమీల, సహాయ కార్యదర్శి హెచ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ముసాయిదా ఓటర్ల జాబితా పై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ యం.యర్రయ్య ను నేలకొండపల్లి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ లు రాయపూడి నవీన్,మామిడి వెంకన్న, మాజీ ఎంపిటీసీ బొందయ్య లు శుక్రవారం కలిశారు. ఓటర్ల జాబితా పై పలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఒకే కుటంబం కు చెందిన ఓటర్ల కుటుంబ సభ్యులు ఒక వార్డులో మరి కొంత మంది ఒక వార్డులో ఉన్నారని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఓటర్ల లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే వెంటనే మారుస్తామని పేర్కొన్నారు. అదే విధంగా ఒక వార్డు కు చెందిన ఓటర్ల ఒకే చోట లేకుండా వీధులు చాలా దూరంలో ఉన్నాయని, ముఖ్యంగా 9 వార్డు నుంచి 13 వార్డు వరకు ఓట్లు ను ఒకే వార్డు ఒకే ప్రదేశం లో ఉండేలా చూడాలని కోరారు. అదే విధంగా పోలింగ్ కేంద్రాలకు కూడ అందుబాటులో ఉంచాలని కోరారు. వీటిని జిల్లా అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఎంపీడీఓ తెలిపారు. అదే విధంగా శనివారం జరిగే రాజకీయ నాయకుల సమావేశం ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బచ్చలకూరి నాగరాజు, గుడిబోయిన వెంకటేశ్వర్లు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతతో వినియోగదారులను ఆకట్టుకోవాలి

**- న్యూబిగ్ బజార్‌ను ప్రారంభించిన పాషా**



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** స్థానిక ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన సరుకులు అందించడం ద్వారా వినియోగదారులను ఆకర్షించి వ్యాపారాన్ని అభివృద్ధి పరుచుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, ఎస్‌పి రోహిత్ రాజ్ అన్నారు. పట్టణంలోని ఎంజి రోడ్‌లో శుక్రవారం న్యూ బిగ్ బజార్ ప్రారంభించి యాజమాన్యానికి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు మార్కెట్ వ్యవస్థలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు సాధారణ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని న్యాయమైన ధరలు నిర్ణయించాలని సూచించారు. చిన్న వ్యాపారులు, కూలీ వర్గాల ప్రయోజనానను కాపాడే విధంగా వ్యాపారం సాగాలని సూచించారు. కొత్తగూడెం పట్టణం వ్యాపార వాణిజ్య రంగంలో వేగంగా ఎదుగుతోందని, ఇలాంటి కొత్త సంస్థలు ప్రారంభం కావడం ద్వారా ప్రజలకు ఉపాధి లభిస్తుందన్నారు. వ్యాపారులు సామాజిక బాధ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం పట్టణంలోని బస్టాండ్ ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేసిన గోదావరి వంటకాలు స్వీట్ షాపును ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగసీతరాములు, మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యూసుఫ్, ధర్మరాజు, బహోయిన విజయ్‌కుమార్, పి సత్యనారాయణ చారి పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోరితే అరెస్టు చేస్తారా..?

**-కమిషనర్, సిసి అత్యుత్సాహం**
**-మీకెం పని అంటూ సిపిఐ నాయకులపై ఆగ్రహం**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** సమస్యల పరిష్కారం కొరకు కార్పోరేషన్ కమిషనర్‌ను కలిసేందుకు వస్తే అరెస్టు చేయిస్తారా అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ సలాం ప్రశ్నించారు. కార్పోరేషన్‌లో సమస్యల గురించి కమిషనర్ దృష్టికి తెచ్చేందుకు సిపిఐ ప్రతినిధులుగా వెళితే కమిషనర్, సిసి అత్యుత్సాహం ప్రదర్శించారని అనవసర జోక్యం చేసుకుని రాజకీయ నాయకుని తరహాలో ప్రశ్నలు సంధించారని ఆయన తెలిపారు. శుక్రవారం కమిషనర్‌ను కలిసేందుకు వెళ్లినా సిపిఐ నాయకులను టూటౌన్ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. కమిషనర్‌ను కలవడానికి వీలు లేదంటూ తనకు వినతి పత్రం ఇచ్చారు అది చాలంటూ సిసి ఇష్టానుసారంగా మాట్లాడారని సిపిఐ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సలాం మాట్లాడుతూ.. నగరంలో ప్రధానమైన సమస్యలను పరిష్కరించాలని సమస్యల వివరాలతో కూడిన వినతి పత్రాన్ని అందించేందుకు సిపిఐ ప్రతినిధి బృందం శుక్రవారం కమిషనర్ కార్యాలయానికి వెళ్లగా సిసి నగరంలో సమస్యలు ఎక్కడున్నాయి లేని సమస్యలను మీరు సృష్టిస్తారెందుకంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ మీది పార్టీయా కమ్యూనిస్టులు ఉన్న సంగతి తనకు తెలియదే అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారని సమస్య చూపిస్తాం రండి అంటే నేను జవాన్‌ను కా దంటూ దురుసుగా జవా బు ఇచ్చారని సలాం తెలిపారు. కమిషనర్‌ను కలవనివ్వకుండా పోలీసులను పిలిపించి అరెస్టు చేయించారని ఆయన తెలిపారు. ఈ అరెస్టులు మాకు కొత్త కాదని ప్రశ్నించే వారి అరెస్టులతో బెదిరించాలని చూస్తే తగు మూల్యం చెల్లించక తప్పదన్నారు. కార్పోరేషన్ ఏర్పాటు చేసిన చారిత్రిక వ్యక్తుల చిత్ర పటాల నుంచి మగ్దూం మోహినుద్దీన్ ఫొటో తొలగించారని ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకుని రాగా మగ్దూం మోహినుద్దీన్ ఎవరంటూ వ్యగ్యంగా మాట్లాడారని సలాం తెలిపారు. తక్షణం కమిషనర్, సిసి లపై తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని సలాం హెచ్చరించారు. కమిషనర్ సైతం జరిగిన విషయాన్ని తెలుసుకోకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు యానాలి సాంబశివరెడ్డి, నాయకులు నూనె శశిధర్, జ్వాలా నర్సింహారావు, శేఖర్ నాయక్, ఎస్‌కె మీరా తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న సీజనల్ వ్యాధుల బాధితులు..!



**ప్రజాపక్షం/కల్లూరుః** మండల పరిధిలోని సీజనల్ వ్యాధులు జలుబు, దగ్గు, జ్వరాలు బాధితులు అధికమవుతున్నారు. మండల పరిధిలోని ప్రాంతీయ వైద్యశాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు జలుబు, దగ్గు, జ్వరాలు బాధితులు 200 వరకు ఓపి పెరుగుతుంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోజుకి 80 పైగా ఓపి పెరుగుతుంది. ఆరోగ్య ఓపి కేంద్రాలలో ఓపి 20 పైగా కల్లూరు, చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పరిధిలో ఆరు ఉపకేంద్రాలలో రోజువారీగా బాధితులు పెరుగుతున్నారు. ఎవరిని అడిగిన ఎవరిని మందలించిన జలుబు, దగ్గు, జ్వరాలు బాధితులే అధికంగా ఉన్నారు. వచ్చి పోయే రోగులతో ఆసుపత్రి కిటకటలాడుతోంది. సాధారణ జ్వరాలతో పాటు టైఫాయిడ్, చలి జ్వరాలు పెరుగుతున్నట్లు వైద్యులు తెలుపుతున్నారు. గ్రామపంచాయతీల్లో పాలకవర్గాలు లేనందున పారిశుద్ధ్యం లోపించినట్లు బాధితులు చర్చించుకుంటున్నారు. వర్షాకాలంలో సాధారణంగా గాలిలో తేమ ఉండటం వలన కూడా వస్తాయని, మండల వ్యాప్తంగా జలుబు, దగ్గు, జ్వరం, గొంతు నొప్పి బాధితులు పెరుగుతూ, చిన్నపిల్లల్లో కూడా బాధితులు ఎక్కువగా ఉన్నట్లు తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ఆరోగ్య ఉప కేంద్రాలతో పాటు దవఖానాలు లో రోగులు సంఖ్య పెరుగుతుంది. దీంతో వైద్యులు ఆశ ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటి సర్వే తోపాటు మందులు పంపిణీ చేస్తున్నారు. జలుబు, దగ్గు, గొంతు నొప్పి, వైరల్ ఫీవర్ లు వైద్యులు సలహాలు సూచనలతో వ్యాధులను అదుపులో ఉంచుతున్నట్లు, మందు గోలీలను పంపిణీలు చేస్తున్నట్లు గ్రామాల్లో ఆశా వర్కర్ల వద్ద ట్యాబ్లెట్లను అందుబాటులో ఉంచినట్లు వైద్యులు ప్రాంతీయ వైద్యాధికారి రమేష్ ఆసుపత్రిలో 24 గంటల వైద్యం అందిస్తున్నట్లు దీంతో పాటు నవ్య కాంత్ తబసుం స్థానికంగా గ్రామాలలో ఆశ ఆరోగ్య కార్యకర్తలు అందుబాటులో ఉన్నట్లు వారి పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకై మహిళా కానిస్టేబుల్‌కు శిక్షణ



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** ఖమ్మం జిల్లాలోని ముదిగొండ, నేలకొండపల్లి, కూసుమంచి, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండలాల్లో ఇటీవల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వాటి నివారణకు ఖమ్మం పోలీష్ కమీషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం రూరల్ ఎసిపి తిరుపత్తిరెడ్డి ఎస్సై కూచిపూడి జగదీష్ సూచనల మేరకు తిరుమలాయపాలెం మండలంలోని వాహనాల స్పీడన్ తగ్గించేందుకు మహిళా కానిస్టేబుల్‌కు శిక్షణ ఇవ్వడం జరిడింది. దీనిలో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ సౌజన్య వాహనాల స్పీడన్ నియంత్రించేందుకు ప్రత్యేక కార్యచరణ చేపట్టారు. ఖమ్మం వరంగల్ రహదారిపై వాహనాల స్పీడు అంచనా వేసే పరికరం ద్వారా పరిశీలించారు. ఎస్సై కూచిపూడి జగదీష్ మాట్లాడుతూ వాహనదారులు స్పీడ్‌గా వెళ్లి ప్రమాదాలు గురి కావద్దని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ద్విచక్రవాహనాలను నడపాలని తెలిపారు.

# న్యూవిజన్‌లో జాతీయ క్రీడా దినోత్సవం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని న్యూవిజన్ పాఠశాలలో జాతీయ దినోత్సవ క్రీడా వేడకలను శుక్రవారం ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఎండి అబాద్ అలీ తెలిపారు. ప్రసిద్ధ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ పుట్టిన రోజు సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అనంతరం ధ్యాన్‌చంద్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై శ్రద్ధవహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, అకాడమిక్ డైరెక్టర్ సిహెచ్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వజ్ఞలో క్రీడా దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు టేబుల్ టెన్నిస్, ఖోఖో, కబడ్డీ వంటి ఆటల్లో తమ ప్రతిభను ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారన్నారు. పాఠశాల డైరెక్టర్ ఆర్‌వి నాగేంద్రకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. క్రీడలు మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అదేవిధంగా సర్వజ్ఞ విద్యార్థి ఎ. శ్రేయాన్ టేబుల్ టెన్నిస్ జూనియర్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా శ్రేయాన్‌ను పాఠశాల డైరెక్టర్ ప్రత్యేకంగా అభినందించి జ్ఞాపికను అందజేశారు.

# అమరుల ఆశయసాధనే యువత లక్ష్యం కావాలి



**ప్రజాపక్షం/ మధిర :** అమరవీరుల ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ అన్నారు. మధిర మండలంలోని నక్కలగరుబు గ్రామంలో డివైఎఫ్ఐ నాయకులు నారిశెట్టి అంజయ్య 22వ వర్ధంతి సందర్భంగా రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మందా సైదులు అంజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మద్దాల ప్రభాకర్ జెండా ఆవిష్కరించి సభలో మాట్లాడుతూ నేటి యువత అమరవీరుల పోరాట పటిమ కలిగి ఉండాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత పట్ల అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలపై రాబోయే రోజుల్లో ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి షేక్.సైదులు, ఎలిజాల గోపినాధ్, నారిశెట్టి శ్రీను, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



**ప్రజాపక్షం/ మధిర :** మండల పరిధిలోని మాటూరు గ్రామ పంచాయతీకి చెందిన లబ్ధిదారులైన పుట్టా శైలజ, షేక్.జాన్ బీలకు మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను శుక్రవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క చొరవతో మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాటూరు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కృష్ణారావు, కర్నాటి రామారావు, అద్దంకి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మడుపల్లిలో ఘనంగా కుంకుమ పూజ

**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** మధిర మండలం మడుపల్లి గ్రామంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన మండపం వద్ద శుక్రవారం మహిళలచే కుంకుమ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుడు మృతి



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** మండల పరిధలోని జూపెడ గ్రామంలో పెద్ద చెరువులో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుడు గల్లంతై మృతిచెందిన సంఘటన శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జూపెడ గ్రామానికి చెందిన గుండ్లపల్లి నరేష్(46) గ్రామ సమీపంలోని పెద్ద చెరువులో గల్లంతు కాగా చర్యలు చేపట్టాగా చివరికి నరేష్ మృతదేహం లభ్యం కావడంతో స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి భార్య కొంత కాలం క్రితం గొడవ పెట్టుకుని నరేష్ నుంచి దూరంగా ఉన్నట్లు సమాచారం. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో భారీ వర్షాలకు కురిసి చెరువుల నిండా నీరు ఉండటంతో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.

# తల్లిదండ్రుల త్యాగాలు వృథా కారాదు

**- కష్టపడి చదివితే ఉన్నత స్థానాలు సాధ్యం**
**- ఎర్త్ యూనివర్సిటి ఓరియంటేషన్‌లో కలెక్టర్**




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల త్యాగాలు వృధా కానివ్వకుండా చూడాలని, శ్రద్ధతో చదివితే ఉన్న స్థానాలకు చేరుకోవడం పెద్ద కష్టమేమీ కాదని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటి ఆడిటోరియంలో నిర్వహించిన ఇంజనీరింగ్, బిఎస్‌సి మొ.సం. విద్యార్థులకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ డా.వి రామచంద్ర, జియాలీజ ప్రొ డా. మల్లిఖార్జున రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత విద్య కోసం ఇంటి నుండి దూరంగా పంపే సమయలో అనేక అపోహాలతో ఉంటారని, విద్యార్థులకు స్వేచ్ఛ నిచ్చి చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత స్థానాలు, మంచి పేరు సంపాదించవచ్చని సూచించారు. ప్రతీ ఏటా ఇంజనీరింగ్ డే అంతా ఘనంగా నిర్వహించి మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పిస్తామన్నారు. కానీ ఆయన ఏ కళాశాల నుండి విధ్యనభ్యసించారు. వారి గురువుల గూర్చి ఎవ్వరికి తెలియదన్నారు. 1861వ సం.లో కర్ణాటకలో జన్మించి ఇంజనీరింగ్‌లో ప్రతిభ కనబరిచి దేశానికి గర్వకారణమైె అనేక ప్రాజెక్టులను రూపొందించారన్నారు. ఆధునిక సదుపాయాలు లేనప్పటికీ ఆయన కృషి నిబద్ధతే నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని చెప్పార.ఉ ఈ సందర్భంగా కలెక్టర్ తాను విధ్యనభ్యసించే సమయంలో ఎటువంటి సదుపాయాలు లేవని, కిలోమీటర్ల దూరం నడిచి చదువుకునే వారమని, కానీ మంచి ఉపాధ్యాయులు,ల్యాబ్ సౌకర్యాలు ఉండటం వల్ల నైపుణ్యం సాధించి ఈ స్థాయికి చేరుకో గలిగామని ఆయన అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థులు పుస్తకాలతో పాటు ప్రత్యక్ష అనుభవాల ద్వారా నైపుణ్యాన్ని సాధించాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అత్యాధునిక సదుపాయాలతో యూనివర్సిటీని తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. జిల్లాల జియోలాజికల్ వైవిద్యం ఉండటం ద్వారా యూనివర్సిటిని ఇక్కడ స్థాపించడం జరిగిందని తెలిపారు. ఇక్కడ విద్యను అభ్యశించడం ద్వారా దేశవిదేశాల్లో విస్తృతంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, అసిస్టెంట్ ప్రొ. డా.రాము, కళాశాల ప్రొఫెసర్లు, సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులు కాదు అభివృద్ధిపై దృష్టి పెట్టండి

**-బిఆర్‌ఎస్ నగర అధ్యక్షులు పగడాల**




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** బిఆర్‌ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడం కాదు అభివృద్ధిపై దృష్టి సారించాలని బిఆర్‌ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, జిల్లా నాయకులు ఆర్‌జెసి కృష్ణ, మగ్బూల్ లు మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో 48వ డివిజన్‌లో నీరు నిలిస్తే జేసిబిలతో స్థానిక కార్పొరేటర్ పనులు చేస్తే కాంగ్రెస్ నాయకులు ఆ పనులు వారు చేసినట్లు ఫోటోలు దిగుతున్నారని వారు విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు స్థానిక కార్పొరేటర్‌పై అబద్దపు ప్రచారాలు చేయడం సిగ్గు చేటన్నారు. గతేడాది వచ్చిన వరదల్లో ప్రజలకు బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సహాయ సహకరాలు అందించారన్నారు. తోట రామారావు మాట్లాడుతూ అభివృద్ధి చేస్తుంటే అక్రమ కేసులు పెట్టడం సరి కాదన్నారు. ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు జెసిబిలతో పని చేస్తుంటే కొంత మంది కాంగ్రెస్ నాయకులు వచ్చి మాతో వాగ్వివాదానికి దిగారన్నారు. మమ్మల్ని ఇబ్బందులకు గురి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్‌ఎస్ కార్పొరేటర్లు, నాయకులు మాటేటి నాగేశ్వరరావు, తోట వీరభద్రం, రుద్రగాని ఉపేందర్, వెంకటేశ్వర్లు, అప్పారావు, పాలడుగు పాపారావు, వెంకట్ పాల్గొన్నారు.

# బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదు..

**-కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** బిఆర్‌ఎస్ కార్పొరేటర్, నాయకుల బెదిరింపులకు కాంగ్రెస్ నేతలు భయపడే ప్రసక్తే లేదని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తెలిపారు. ఖమ్మం నగరంలోని ఆల్లే సాయికిరణ్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మేయర్ పునుకొల్లు నీరజ లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్‌గౌడ్ పిలుపు మేరకు ఖమ్మం నగరంలో వరద ప్రాంతాల్లో సేవలు అందించేందుకు ఆల్లే సాయికిరణ్ గురువారం 46వ డివిజన్‌కు వెళ్లారని వారు తెలిపారు. అక్కడ స్థానిక కార్పొరేటర్ భర్త తోట రామారావు సాయికిరణ్ పట్ల దురుసుగా ప్రవర్తించడంతో పాటు దాడి చేసేందుకు ప్రయత్నించారన్నారు. వరదల సమయంలో ప్రజలకు సేవ చేసేందుకు ఎవరైనా వెళ్లవచ్చునని కానీ కార్పొరేటర్ భర్త కాంగ్రెస్ నాయకులపై దాడి చేయడం సరికాదన్నారు. ప్రశాంత వాతావరణమే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లక్ష్యమని అందుకే కాంగ్రెస్ పార్టీ తరుపున ఎటువంటి దాడులకు ప్రయత్నించ లేదన్నారు. లేనిపక్షంలో ఇటువంటి బెదిరింపులకు కాంగ్రెస్ నాయకులు భయపడరన్నారు. ఇప్పటికైనా ఇటువంటి బెదిరింపు రాజకీయాలకు పాల్పడవద్దని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమాజోహరా, ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, నాయకులు బాలగంగాధర్ తిలక్, నాగండ్ల దీపక్‌చౌదరి, మిక్కిలినేని నరేంద్ర, పలువురు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# అమెజాన్‌కు ఎంపికైన ఎస్‌బిఐటి విద్యార్థిని



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రముఖ అంతర్జాతీయ సంస్థ అమెజాన్‌కు తమ కళాశాల విద్యార్థిని షేక్ పర్వీన్ తభస్సుమ్ ఎంపికైనట్లు ఎస్‌బిఐటి కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ శుక్రవారం తెలిపారు. లేఅఫ్స్ జరుగుతున్న ప్రస్తుత తరుణంలో కూడా ఉద్యోగాలు సాధించడం తమ కళాశాలకు గర్వకారణమన్నారు. కష్టపడి చదివితే తప్పక విజయం సాధిస్తారని అందుకు పర్వీన్ తభస్సుమ్ ఒక ఉదాహరణ అని గుండాల కృష్ణ తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి మాట్లాడుతూ కొలాబెరా డిజిటల్ సంస్థకు క్లయింట్‌గా ఉన్న అమెజాన్‌కు క్యాటలాగ్ స్పెషలిస్టుగా తమ విద్యార్థిని ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమన్నారు. విద్యార్థులకు తమ కళాశాలలో మొదటి సంవత్సరం నుంచే శిక్షణ అందించడం వల్ల ఇది సాధ్యమైందన్నారు. ప్లేస్‌మెంట్ల విషయంలో హైదరాబాద్‌కు దీటుగా తాము పోటీపడగలుగుతున్నామన్నారు. ప్రిన్సిపాల్ డా॥ జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్, ప్రాబ్లం సాల్వింగ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, అప్టిట్యూడ్ వంటి వివిధ అంశాలపై శిక్షణ అందించడం వల్ల అంతర్జాతీయ కంపెనీలకు తమ విద్యార్థులు ఎంపికవుతున్నట్లు ఆయన తెలిపారు. క్యాటలాగ్ స్పెషలిస్టుగా తొలుత రూ. 3.50 లక్షల వార్షిక ఆదాయం అందుకుంటుందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగానికి ఎంపికైన పర్వీన్ తభస్సుమ్‌ను కళాశాల యాజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్లు గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, జె. రవీంద్రబాబు, టిపివో ఎన్. సవిత, కో ఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఏఎస్ఐ కుటుంబానికి ఆర్థికసాయం



**ప్రజాపక్షం/ ఖమ్మం క్రైం :** ఖమ్మం జిల్లా విశ్రాంత పోలీస్ అధికారుల సంఘం సీనియర్ సభ్యులు, విశ్రాంత ఏఎస్ఐ దుగ్గి వెంకట్రామయ్య శుక్రవారం మృతి చెందారు. వేంసూరు మండలం మొద్దులగూడెం గ్రామంలో వారి స్వగృహంలో ఉంచిన వెంకట్రామయ్య భౌతికాయాన్ని విశ్రాంత పోలీస్ అధికారుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్. రాధాకృష్ణమూర్తి, రుద్ర వెంకట నారాయణ, కార్యవర్గ సభ్యులు సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వెంకట్రామయ్య సతీమణి అనసూయకు విశ్రాంత పోలీస్ అధికారుల సంఘం నిధి నుంచి రూ. 25వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వెంకట్రామయ్య కుటుంబానికి ఎల్లవేళల అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఇన్‌స్పెక్టర్ జన్నారెడ్డి, నర్సింహారెడ్డి, కె. సోమయ్య, పి. రామకృష్ణారావు, ఆర్. జయకర్‌బాబు, రాంచంద్రరాజు, బిడికె రత్నం తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ ఇంట్లో సోదాలు

**ప్రజాపక్షం/ చింతకాని :** వరంగల్ జిల్లా ఖిల్లా వరంగల్‌లో తహసీల్దార్‌గా పనిచేస్తున్న బండి నాగేశ్వరరావు స్వగ్రామంలో అధికారులు సోదాలు నిర్వహించారు. శుక్రవారం అవనీతి నిరోధక శాఖాధికారులు బండి నాగేశ్వరరావు స్వగ్రామమైన చింతకాని మండలం తిర్లాపురంలో ఆయన ఇంట్లో సోదాలు చేశారు. ఇదే సమయంలో బండి నాగేశ్వరరావుకు సంబంధించినవిగా చెబుతున్న అనంతసాగర్‌లోని కోళ్లఫారంలోనూ సోదాలు నిర్వహించారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణల నేపథ్యంలోనే సోదాలు నిర్వహించినట్లు తెలుస్తుంది. సోదాలు నిర్వహించిన అధికారులు ఎటువంటి ప్రకటన జారీ చేయలేదు.

# పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి



**ప్రజాపక్షం/ ఖమ్మం :** కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ ఒకటిన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సిపిఎస్ రద్దుకై తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ఉద్యోగులు, ఉపాధ్యాయులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఉపేంద్రరావు కోరారు. సిపిఎస్ ఉద్యోగులకు నామ మాత్రంగా పెన్షన్ వస్తుందని ఆయన తెలిపారు. పదవి విరమణ చేసిన తర్వాత డిఏ, పిఆర్‌సి, వైద్య సౌకర్యం వర్తించదని సిపిఎస్ పెన్షన్ ఎంతో నష్టదాయకమైందని ఆయన తెలిపారు. సెప్టెంబర్ ఒకటిన జరిగే ఆందోళన కార్యక్రమానికి వేలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# భారీ వర్షాలకు పంట నష్టం అంచనా




**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో పెసర పంట భారీ వర్షాలకు నష్టం పై అంచనా వేసినట్లు వ్యవసాయ శాఖ అధికారిని రూప తెలిపారు. 126 ఎకరాలలో పెసర పంట 36 మంది రైతులు సాగు చేయగా చేతికందే దశలో భారీ వర్షానికి గాను 75 ఎకరాలలో నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ శాఖ అధికారిని తెలిపారు. 7 క్లస్టర్ భవనాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు శుక్రవారం అంచనాలను వేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందించనున్నట్లు వారు పేర్కొన్నారు. కల్లూరు వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు దీపిక, వెంకట్ లీల, వెంకట్ ,పవన్ కళ్యాణ్ లతోపాటు తదితరులు అంచనా ను వేసి నట్లు వారు పేర్కొన్నారు. అదేవిధంగా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో అధికారి నగేష్ మండలంలో కప్పల బంధం గ్రామంలో ఒకే రైతుకు చెందిన నాలుగు ఎకరాలలో కూరగాయలో పంట నష్టం అయినట్లు వివరించారు.

# ఘనంగా జాతీయ క్రీడా, తెలుగు భాషా దినోత్సవాలు



**ప్రజాపక్షం/పినపాకః** పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆగస్టు 29 సందర్భంగా జాతీయ క్రీడా, తెలుగు భాష దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్ చంద్ ఫోటోకు పూలమాల వేసి, నివాళులు అర్పించారు. తదనంతరం విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారైన కొమరం నాగయ్య మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ క్రీడా జీవితం గురించి వివరించారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటుగా, మానసికస్థితిని మెరుగుపరచడమే కాకుండా క్రమశిక్షణ ,పట్టుదల, నాయకత్వ వంటి లక్షణాలను పెంపొందిస్తాయి. కావున క్రీడలపట్ల ఆసక్తి కనపరచాలన్నారు. తెలుగు బాష సస్యశ్యామలమైనది. దేశబాషలందు తెలుగు లెస్స అనే నానుడిని మరిచిపోరాదన్నారు. ఎన్ని భాష లు నేర్చిన తెలుగు భాషను మర్చిపోరాదని విద్యార్థులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.